# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.6.04.2025.

## శ్రీ రామనవమి సందర్భంగా సాయుధ రిజర్వ్ పోలీస్ రామాలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహించిన పోలీస్ కమీషనర్ దంపతులు

శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు ది.06.04.2025వ తేదీన ఎన్.టి.ఆర్.జిల్లా విజయవాడ బందర్ రోడ్ నందు పోలీస్ క్వార్టర్స్ లో ఉన్న సాయుధ రిజర్వ్ పోలీస్ రామాలయంనకు సంప్రదాయం ప్రకారం ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు సతీసమేతంగా విచ్చేయగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికినారు. అనంతరం పోలీస్ కమీషనర్ దంపతులు వేద మంత్రాల నడుమ సాంప్రదాయ పద్ధతిలో స్వామి వార్లకు పట్టువస్త్రాలను సమర్పించి, అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహమూర్తులకు వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ దంపతులు అందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి. సరిత, ఐ.పి.ఎస్. గారు, శ్రీ ఎ.బి.టి.ఎస్. ఉదయరాణి ఐ.పి.ఎస్.గారు, శ్రీ ఎస్.వి.డి. ప్రసాద్ గారు, ఏ.డి.సి.పి.లు. శ్రీ జి. రామకృష్ణ గారు, శ్రీ. ఎ. వి. ఎల్ ప్రసన్న కుమార్ గారు, కె. కోటేశ్వరరావు గారు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, పోలీస్ కమీషనరేట్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు పోలీస్ రామాలయం కమిటీ సభ్యులు, పోలీస్ అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

* * *